విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 22, నవంబర్ 2022

రైతులకు పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలపరిధిలోని గొడిశెలపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి ప్రభుత్వం భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగి స్తున్నారని, వారికి పట్టాలు ఇవ్వాలని సర్పంచ్ రాళ్ల రామలక్షమ్మ, వైకాపా నాయకులు రాళ్ల తిమ్మారెడ్డి దృష్టికి తీసుకుపోవడంతో వారు రైతులను దృష్టిలో పెట్టుకొని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో రైతుల సమక్షంలో తహసీల్దార్ మరియు డిటి బసవకుమార్లకు వినతిపత్రం అందించారు. . ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలకు పవర్‌కట్

కాలయాపన చేస్తున్న సిబ్బంది

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల పరిషత్ కార్యాలయానికి, వ్యవసాయశాఖ ఏఓ కార్యాలయానికి విద్యుత్‌శాఖ అధికారులు పవర్ కట్‌చేయడంతో సోమవారం కార్యాలయంలో అధికారులు మబ్బులోనే ఉండాల్సి వచ్చింది. 19 పంచాయితీల్లో కరెంట్ బిల్లులు కట్టలేదని, మండల పరిషత్ కార్యాలయానికి ఎసరు పెట్టారు. మూడు రోజులుగా కరెంట్ సరఫరా నిలిపి వేయడంతో సిబ్బంది ఏ పనులు చేయలేక కాలయాపన చేస్తు న్నారు. బొమ్మనహాళ్ మండలంలో 19గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఇందులో రూ.7,48,46,792వేలు బకాయి ఉన్నట్లు విద్యుత్‌శాఖ అధికారుల గణాంకాలు తెలుపుతున్నాయి. 19 పంచాయితీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.45,11,352 నిధులు మంజూరైయ్యాయి. అయితే ఈ నిధుల్లో కరెంటు బిల్లులు 50శాతం చెల్లించాలని ఆదేశాలు జారీ చేసింది. వారి ఆదేశాల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రూ.22,47,582 విద్యుత్ బిల్లులు చెల్లించాల్సి ఉంది. అయితే ఈ పాటికి కళహాళ, బొల్లనగుడ్డం మరో నాలుగు పంచాయితీల్లో రూ.6,70,594 చెల్లించారు. మిగిలిన 13పంచాయితీల్లో విద్యుత్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. దీంతో అధికారులు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులపై కరెంట్ బిల్లులు చెల్లించాలని అధికారులు ఒత్తిడి తీసుకువస్తున్నారు. సర్పంచులు ఈ కరెంటు

బిల్లులు చెల్లించడంతో జాప్యం చేస్తున్నారు. వచ్చిన అరకొర నిధుల్లో తాగునీటి మోటార్ల రిపేరీలకు, పైపులైన్ల మరమ్మత్తులకు ఏమి ఖర్చుపెట్టాలని దీంతో కరెంటు బిల్లులు ఇప్పుడు కట్టలేమని వారు వెనుకడుగు వేయడంతో విద్యుత్ అధికారులు చేసేది ఏమీలేక మండల పరిషత్ కార్యాలయంకు పవర్ కట్ చేశారు. ఇది ఇలా ఉండగా 15ఆర్బీకే కేంద్రాల్లో అందులో సిద్దరాంపురం, ఉద్దేహాళ్, లింగదహాళ్, గోవిందవాడ ఆర్బీకే కేంద్రాల్లో కరెంట్ బిల్లులు కట్టలేదని బొమ్మనహాళ్‌లో ఉన్న వ్యవసాయ అధికారి కార్యాలయానికి పవర్ కట్ చేశారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఎంపిడిఓ షెకిలాబేగం, వ్యవసాయ అదికారి అహ్మద్‌బాష తెలిపారు.

స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో 360అర్జీలను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్‌ఓ గాయత్రి దేవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, ఆర్డీఓ మధుసూదన్, అన్సెట్,సీఈఓ కేశవ నాయుడు, జెడ్పి సీఈఓ భాస్కర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను చివరి నిమిషం వరకు పెండింగ్ లో ఉంచుకోవడం సరికాదన్నారు.ఈ విషయంలో సంబంధిత జిల్లా అధికారులు మరియు ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ వహించి అర్జీలను నాణ్యతగా పరిష్కరించేలా చూడాలన్నారు. అర్జీల పరిష్కారంలో పిటీషనర్ ను సంప్రదించి, తప్పనిసరిగా విచారణచేపట్టిన తర్వాతనే వారి ఫోటోలను కూడా అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు కోర్టు మరియు వివిధ కమీషన్లకు సంబంధించిన కేసులలో సకాలంలో కౌంటర్లు దాఖలు చేయడం లేదన్నారు. నిర్దేశిత గడువు లోపలే నివేదికలను సమర్పించడం, కౌంటర్లను దాఖలు చేయడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయ నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-యాడికి: పెద్దవడుగురు మండలకేంద్రంలోని సిపిఐ కార్యాలయ నిర్మాణానికి ఎన్ ఆర్ ఐ వి. భాస్కర్ రెడ్డి సోమవారం లక్ష రూపాయల విరాళం ఆ పార్టీ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డికి అందజేశారు. పెద్ద వడుగురు పట్టణంలోని సిపిఐ కార్యాలయం శిదిలావస్థకు చేరుకోవడంతో ఈవిష యాన్నీ అమెరికాలో స్థిరపడిన పెద్ద వడుగురు కి చెందిన ఎన్ ఆర్ ఐ వి. శ్రీరా మిరెడ్డి కుమారుడు వి. భాస్కర్ రెడ్డి కి సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనా రాయణ రెడ్డి తెలియజేయగా తనవంతు సహాయంగా లక్ష రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రేడ్డి కుటుంబ సభ్యులు బాలకృష్ణ రెడ్డి, శివ నంద రెడ్డి, సుధాకర్ రెడ్డి, సిపిఐ నాయకులు లింగన్న, శ్రీనివాస రెడ్డి, పాల్గొన్నారు.

ఎస్సి, ఎస్టీ ప్రజా సమైక్య గ్రామ కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: బొమ్మనహాల్ మండలం, కొలగన హల్లి గ్రామంలో ఎస్సి కాలనీ నందు సోమవారం ఎస్సి,ఎస్టీ ప్రజా సమైఖ్య గ్రామకమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సి కాలని వాసులతో కలిసి ఎస్సి కాలనీ సమస్యలు చర్చించుకొని సమస్యలు పరిష్కారం దిశగా మాట్లాడుతూ మన గ్రామం నందు కమిటీ ఏర్పాటు చేసుకోవాలని ఎస్సి,ఎస్టీ ప్రజాసమాఖ్య వ్యవస్థాపకులు మద్దెలచెరువు మల్లి ఆదేశాల మేరకు ఎస్సి,ఎస్టీ ప్రజాసమాఖ్య అనంతపురం పార్లమెంట్ అధ్యక్షుడు బి.రమేష్ ,ప్రధాన కార్యదర్శి సి.చిరంజీవి ఆధ్వర్యంలో ఎస్సి, ఎస్టీ ప్రజాసమాఖ్య గ్రామ కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్.రాజశేఖర్ అధ్యక్షుడు గా ,కార్యదర్శిగా హెచ్.రంగన్న, గౌరవాధ్యక్షులు గా వన్నూరుస్వామి, దేవన్న ,ఉపాధ్యక్షుడు హెచ్.వన్నూరుస్వామి, ఉపకార్యాదర్శి, కోశాధికారిగా ఆనంద్, హెచ్.రాజేంద్ర, ఈసి సభ్యులుగా రవి, ప్రభుదాసు, జయరాం, దేవకుమార్, రామాంజనేయులు వీరిని ఎస్సి, ఎస్టీ ప్రజాసమాఖ్య గ్రామ కమిటీ గా ఎన్నుకోవడం జరిగింది.

నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం

విశాలాంధ్ర-రాయదుర్గం: నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం అరకోర

ఉద్యోగాలు ఇస్తూ నిరుద్యోగులను మోసం చేస్తూ మభ్యపెడుతున్నారని తెదేపా నాయకులు, తెలుగు యువత అధ్యక్షుడు రమేష్, మల్లికార్జున, బట్టి తిప్పే స్వామి, మండల రెవెన్యూ అధికారికి మారుతి ప్రసాద్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మొండి వైఖరితో రాష్ట్రంలో రోజు రోజుకి నిరుద్యోగ సమస్య గణనీయంగా పెరిగిపోయిందన్నారు. నియోజకవర్గ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బట్టి తిప్పేస్వామి, నియోజకవర్గ తెలుగు యువత రమేష్, హీరోహాల్ మండలం బసవరాజు, ఎస్సీ సెల్ మల్లికార్జున, బోయ నవీన్, భరత్, ప్రవీణ్, సందీప్, కిరణ్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.

ఎస్సీ సాధనకై తరలిరండి

విశాలాంధ్ర -శింగనమల: మండల కేంద్రంలో 22వ తారీకు మంగళవారం 10 గంటలకు రజక సంఘం బహిరంగ సభ జరుగుతుందని, సభను రజకులంతా విజయవంతం చేయాలని రజక సంఘాల పోరాట సమితి కో కన్వీనర్ సి. లింగమయ్య సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రజకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక అవమా నాలు గ్రామ బహిష్కరణలు మహిళలపై వేధింపులు అధికమయ్యాయిని, వీటిని అరి కట్టాలంటే రజకలను ఎస్సీ జాబితాలోకి చేర్చాలని డిమాండ్ చేశారు. కోర్కెలను సాధించుకునేందుకు అధిక సంఖ్యలో రజకులు సభకు తరలి రావాలని కోరారు.

రైతులపై వివక్ష చూపుతున్న వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-రాప్తాడు: రాష్టంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం రైతులపై వివక్ష చూపుతోందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబిలేసు విమర్శిం చారు. సోమవారం రాప్తాడు మండల బీజేపీ అధ్యక్షుడు ధనుం జయనాయుడు ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై తహశీల్దార్ బి.లక్ష్మీనాయక్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లా డుతూ సీఎం జగన్ రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పేరుకు మాత్రం రైతు ప్రభుత్వం అని చెప్పుకుం టున్నారన్నారు. వేరుశెనగ ఎక్కువ శాతం సాగు చేస్తున్నప్పటికీ రైతు లకు తక్కువ శాతం పంట నష్టపరిహారం ఇవ్వ డం బాధాకరమన్నారు. ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాటమయ్య, యువమోర్చ మండల అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు చెన్నకేశవ నాయుడు, నాగేంద్ర, అల్లురయ్య తదితరులు పాల్గొన్నారు.

In the court of the prl. District Judge Anantapuram

O.S. NO: 42/2016

Between:

B.Thippe Swamy ...**plaintiff**

and

H.A Wahab and others ...**Defendants**

Notice to Defendant No: 5,6 and 9

D5 Kairun Bee w/o Late H. A. Masood, D/NO 8-2-603, H-40, Hyderabad

D6 Abdul Ghani s/o Late H.A. Masood, D/No: 8-2-603, H-40, Hyderabad

D9 H. D. Kalander s/o H.A. Dhowl, D/No. 3-339-32, Somanath Nagar, Rajak Colony, Anantapuramu

పై నెంబరు కేసులో ప్రతివాదులయిన మీ హాజరు నిమిత్తం 02-12-2022వ తేది ఉదయం 10:30 గం॥లకు నాయిదా వేసినారు. ఆరోజు మీరు స్వతహాగా గాని లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

P. Krishna Swamy kumar,
ETI GOWNI Balakrishna.
Advocates, Aantapuramu

దద్దమ్మ పాలనపై ఐక్య ఉద్యమానికి సంసిద్ధత కండి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరించండి

జిల్లా జనరల్ బాడీ సమావేశంలో నాయకులకు

కార్యకర్తలకు రామకృష్ణ దిశా నిర్దేశం

విశాలాంధ్ర బ్యూరో అనంతపురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ ఉద్యమాల ద్వారా ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా సిపిఐ నాయకులు కార్యకర్తలు నడుం బిగించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపునిచ్చారు.సోమవారం అనంతపురం నగరంలోని లలిత కళా పరిషత్ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ సమావేశంలో సభ్యుల ఉద్దేశించి మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా వైఫల్యం చెందిందని ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ఐక్య ఉద్యమాలను చేపట్టాలన్నారు ముఖ్యంగా ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇచ్చి ఇల్లు నిర్మిస్తామని చెప్పి ఇంతవరకు రాష్ట్రంలో ఎక్కడ కూడా సంపూర్ణంగా గృహ నిర్మాణ పథకం అమలు కాలేదన్నారు గత ప్రభుత్వమిచ్చిన కిట్కో

ఇల్లు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు లబ్ధిదారులు డబ్బులు చెల్లించి సంవత్సరాల గడుస్తున్న వారికి కేటాయించిన ఇల్లును ఇంతవరకు ఇవ్వకపోవడం దుర్మార్గమైన పాలన ఉన్నారు అదేవిధంగా ఇసుక మా ఫియాకు అడ్డు అదుపు లేకపోవడం వల్ల నేడు ఇసుక సామాన్యులకు దొరికే పరిస్థితి లేదన్నారు దీంతో గృహ నిర్మాణ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వాటన్నిటిని వివరిస్తూ ఉద్యమానికి శ్రీకారం చుట్టే విధంగా ముందుకు సాగాలన్నారు అదేవిధంగా రైతులు అధిక వర్షాలు అకాల వర్షాలు తో అనంతపురం జిల్లా ప్రజల్లో రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మాట్లాడుతూ అధిక వర్షాల వల్లపంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించి అన్ని విధాల ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు అధిక వర్షాల వల్ల అనంతపురం జిల్లాలోని సింగనమల చెరువు నిండి రెండు నెలలుగా మరో పోతున్న చెరువు కింద దాదాపుగా 3 ఎకరాలు సాగు ఉన్న రైతులు పంట పెట్టలేని పరిస్థితికి వచ్చిందన్నారు ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందన్నారు.సమావేశంలో జిల్లా కార్యదర్శి జాఫర్.సహాయక కార్యదర్శులు నారాయణ స్వామి.మల్లికార్జున. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి.మహిళనాయకురాలు పద్మావతి.కేశవరెడ్డి. తదితర గ్రామ, మండల నియోజకవర్గ, జిల్లానాయకులతో పాటు అన్ని ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలల్లో రాణించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాల్సిన అవసరం ఉందని ఉరవకొండ మండల విద్యాశాఖ అధికారి ఎం. ఈశ్వరప్ప అన్నారు. సోమవారం ఉరవకొండ మండలం ఆమిద్యాల ప్రభుత్వ హైస్కూల్ ఆవరణలో జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఖో ఖో అండర్ 14 అండర్ 17 క్రీడా జట్లను ఎంపిక చేశారు. ప్రభుత్వ హై స్కూల్ ప్రధాన ఉపా ధ్యాయురాలు నాగ మంజుల, గ్రామ సర్పంచ్ శ్రీరాములు, విద్యా కమిటీ చైర్మన్ రామాంజనేయులు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్య క్షులు మొరార్జీ యాదవ్, ఉపాధ్యక్షులు నాగరాజు, పాఠశాల, ఫిజికల్ డైరెక్టర్ మారుతి, ఎస్ జిఎఫ్ అనంతపురం కార్యదర్శి రవికుమార్, సత్య సాయి జిల్లా కార్యదర్శి అంజన్న మాట్లాడారు. ఈ ఎంపిక కార్యక్రమంలో అనంతపురం సత్యసాయి, జిల్లాల నుంచి 48 జట్లు పాల్గొన్నాయి. క్రీడాకారులకు ప్రత్యేకంగా నాలుగు కోర్టులను ఏర్పాటు చేసి భోజన వసతి కూడా కల్పించినట్లు పిడి మారుతి తెలిపారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర-యాడికి: పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి రామ్ గోపాల్ రెడ్డి కి ఓటు వేయాలని యాడికి పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాల, సచివాలయాలు, పాఠశాలలో టిడిపి నాయకులు ప్రచారం నిర్వహించారు. రామ్ గోపాల్ రెడ్డి తరఫున శంకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి యాడికి మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు. ముందుగా వాగ్దేవి హై స్కూల్ కరస్పాండెంట్ శివప్రసాద్ రెడ్డి , వాగ్దేవి స్టాప్ ను కలసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరడం జరిగింది. అనంతరం ఎండిఓ, తాసిల్దార్, వివేకానంద స్కూల్, గౌతమ్ హై స్కూల్, విజన్ స్కూల్, రాయలచెరువు హై స్కూల్ లలో ప్రచారం నిర్వహించి ఉపాధ్యాయులను, ప్రభుత్వ అధికారులను మొదటి ప్రాధాన్యత ఓటును తెలుగుదేశం పార్టీ బలపరుచు రాంగోపాల్ రెడ్డికి ఓటు వేయాలని కోరడం జరిగింది. వేలూరు రంగయ్య, గొర్తి రుద్రమ నాయుడు, రాజశేఖర్, దడియాల ఆది,బొట్టు శేఖర్,, మధురాజు, లక్ష్మణ్, గోపాల్ నాయుడు, నెట్టికంటి, ఆదినారాయణ, శరత్ బాబు, కూరగాయల శేఖర్, చంద్ర ఉన్నారు.

వివాహ వేడుకకు హాజరైన పయ్యావుల శ్రీనివాసులు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో తెదేపా పార్టీ సీనియర్ ప్రియతమ నేత శ్రీ పయ్యావుల శ్రీనివాసులు పాల్తూరు గ్రామంలో ని కొలిమి షాషాసాబ్ కుమారుని వివాహ కార్యక్ర మంలో హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు. ఈకార్యక్ర మంలో తెదేపా మండల కన్వీనర్ గిడ్డ మారయ్య, నాయకులు గడ్డం మా రయ్య, కాలవ మారయ్య, గంగన్న, టీడీపీ నాయకులు, పాల్గొన్నారు.

గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర-కూడేరు: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తొలగినీటి పైపులైను పగిలిపోవడంతో మండలంలోని 29 గ్రామాలకు త్రాగునీటి సమస్య ఏర్పడింది. దీంతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంపీపీ నారాయణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని పది రోజుల్లో పూర్తి చేసి నీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డిని, సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ ను గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ ఫాతిమా, సూపర్వైజర్ మంజునాథరెడ్డి, నాయకుల వడ్డే గంగాధర్, బైరెడ్డి రామచంద్రారెడ్డి, సీనా తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్తీక దీపోత్సవం

విశాలాంధ్ర-రాయదుర్గంటౌన్: రాయదుర్గం మండలంలోని మల్లాపురం గ్రామంలో వెలిసిన శ్రీ విప్రమలై లక్ష్మినరసింహస్వామి ఆలయంలో నేడు మంగళవారం సాయంకాలం కార్తీక దీపోత్సవం నిర్వహించినట్లు ఆలయ కమిటి సభ్యులు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించమన్నారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి సేవలో పాత్రులు కావాలని ఆయన కోరారు.

26న బుగ్గ సంగేశ్వరుని హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-గుంతకల్లు : మండలంలోని బుగ్గ సంగాల గ్రామంలో వెలిసిన శ్రీ బుగ్గ సంగమేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 26న ఉదయం 10:30 గంటలకు ఉండి లెక్కింపు చేయడం జరుగుతుందని ఆలయ నిర్వాహక అధికారి ఏ. కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు బియ్యం కూడా బహిరంగ వేలం వేయడం జరుగుతుందని తెలిపారు వేలం పాటకు ముందస్తుగా 2000 రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చునని తెలిపారు. వేలంలో పాల్గొంటున్న భక్తులు రెండు పంచలు కట్టుకొని పాల్గొనాలని తెలిపారు.

కబడ్డీ పోటీల్లో నిర్వాహణ

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలోని శ్రీ సుంకలమ్మ దేవి, శ్రీ దేవమ్మ దేవి ఏడవ ముత్యాల పల్లకి ఉత్సవం సందర్భంగా మండల కేంద్రంలో కబడ్డీ పోటీలను నిర్వహించబడునని గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలో ని కట్లే గౌరమ్మ బావి పక్కన ఉన్న మైదానంలో పోటీలు నిర్వహిస్తున్నామని, పోటీలు విజేతలకు బహుమతులు దాత దేశాయి సిద్దార్థ తెలిపారు. మొదటి బహుమతి రూ. 10,000, రెండవ బహుమతి రూ.5,000, మూడవ బహుమతి రూ.3,000 ఉంటుందని తెలిపారు. టీం పేరు నమోదుకు 600 రూపాయలు ఎంట్రీ ఫీజు చెల్లిం చి వివరాలకై 9392372322, 7075910041 సంప్రదించాలన్నారు.

కొలగనహాల్లిలో బాధుడే బాధుడు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని కొలగనహాళ్లి గ్రామంలో బాధుడే బాధుడు కార్యక్రమం మంగళవారం సాయంకాలం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బాధుడే బాధుడు కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రపోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పాల్గొంటారన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-గుంతకల్లు : పట్టణంలోని ప్రశాంతి నగర్ లో చాలా సంవత్సరాలుగా రోడ్ల పరిస్థితి దుస్థితి కావడంతో రోడ్ల మరమ్మతులకు గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి దృష్టికి రావడంతో ఆయన ఆదే శాలతో అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు.అందులో భాగంగానే సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ ఎన్ భవాని, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్స్ నైరుతి రెడ్డి, మైమున్ బి,వార్డు కౌన్సిలర్ సుధాకర్ చేతుల మీదుగా భూమి పూజ చేసి ప్రారంభించారు. పట్టణంలో గడప గడప మన కార్యక్రమంలో ప్రజలు ఎటువంటి సమస్య అయిన దళారులను నమ్మకుండా నేరుగా ఎమ్మెల్యే వై.వెంకట్రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని నైరుతి రెడ్డి తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఎప్పుడు ముందుంటావని సందర్భంగా తెలిపారు.

గొట్టుకూరులో 'గడప గడపకు ప్రభుత్వం'

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని గొట్టుకూరులో సోమవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులు, వైసీపీ నాయకులు మాజీ ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పథకాలను ఆయన వివరించారు. ఎంపీపీ నారాయణరెడ్డి, నాయకులు రామ చంద్రరెడ్డి, మంజునాథరెడ్డి, సర్పంచు, ఎంపీటీసీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుక్క కాటుకు వ్యాక్సిన్ అందించండి

విశాలాంధ్ర-కూడేరు: మండల ఆరోగ్య కేంద్రం లో కుక్క కరిస్తే వ్యాక్సిన్ లేదు కూడేరు కు చెందిన రెడ్డి ప్రవీణ్ అనే విద్యార్థి కి కుక్క కరిచింది. మండల ఆరోగ్య కేంద్రానికి వెళితే నర్సులు టి టి ఇంజెక్షన్ ఇచ్చారు. వ్యాక్సిన్ లేదు అన్నారు. వెళ్లి పార్మాసిస్టు ను వెళ్లి అడగండి అన్నారు. వెళ్లి అడిగితే ఇండెంట్ పెట్టాము శనివారం రండి అన్నారు. శనివారం వెళితే వ్యాక్సిన్ రాలేదు. తప్పని పరిస్థితుల్లో జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వచ్చింది. దూరప్రాంతాల నుంచి ఆరోగ్య కేంద్రానికి వస్తే మందులు వ్యాక్సిన్లు కొరత లేకుండా చూడాలని వైద్య అదికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-తాడిపత్రి: స్థానిక విద్యుత్ కార్యాలయం వద్ద కౌన్సిలర్ జింకా లక్ష్మీ ఆధ్వర్యం లో విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని విద్యుత్ కార్యాలయం వద్ద సోమవారము కాలనీవాసులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలోని గాంధీనగర్ కాలనీ లోని సెబ్ కార్యాలయం వద్ద నుండి లలితమ్మ దేవాల యం వరకు ఉన్న కాలనీలో ఒక పేస్ కే విద్యుత్ సరఫరా అవు తుంది. ఎప్పుడు పడితే అప్పుడు ఫీజులు పోతున్నాయన్నారు. అంతే కాకుండా అక్కడున్న ట్రాన్స్ఫారం కు అధిక సర్వీస్ లు ఉండడంతో ఫీజులు ఉండక ఏ సమయంలో పడితే ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఆగిపోతుంది. దీంతో ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటు న్నారు. ఈ విద్యుత్ సమస్యల పైన విద్యుత్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకపోగా నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు.కావున విద్యుత్ అధికారులు ఆ కాలనీలో పరిశీలించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాం. అనంతరం విద్యుత్ అధికారి ఏఈ ఉదయ్ భాస్కర్‌కు వినతి పత్రం అందజేశారు.

తెలుగు రైతు భలో పేతం చేయండి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: అనంతపురం జిల్లాలో తెలుగు రైతు భలోపేతం చేయడమే లక్ష్యంగా తెలుగురైతు సంఘం నాయకులు పనిచేయాలని తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురంలో ఎంవైఆర్ సంరక్షన్ హాల్‌లో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డి అధ్యక్షతన తెలుగు రైతు జోన్5 సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రైతు భలోపేతం సంపాదక నిర్మాణం, రైతాంగ సమస్యలపై స్పందించాల్సిన తీరు దిశా నిర్ధేశం చేశారు. ఈ సమావేశంలో రాయదుర్గం నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, టీడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజుస్వామి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, సోమవారం 22, నవంబర్ 2022

లంపి వైరస్‌తో మూగజీవాలు మృత్యువాత...ఆందోళనలో రైతులు

విశాలాంధ్ర - అగళి : మండలంలో గత కొన్ని రోజులగా లంపి వైరస్ సోకి మృత్యువాతపడుతుడంతో మండల రైతులు తీవ్ర ఆందోళన చెందుతుందన్నారు. పి బ్యాడిగేరా, హళ్లికేరా, గొల్లహట్టి, కరిదాశనపల్లి, గొల్లహట్టి, హనుమనపల్లి, కోడిపల్లి తదితర గ్రామాలలో లంపి వైరస్ సోకి పశువులు మృత్యువాత పడ్డాయని రైతులు వాపోతున్నారు. వారం రోజుల క్రితం కరిదాశనపల్లి, గొల్లహట్టి గ్రామంలో ఈరమల్లప్ప అనే రైతు కు చెందిన పశువుకు లంపి వైరస్ సోకి మృత్యువాతపడిన విషయం తెలిసిందే. కంబదపల్లి గ్రామంలో చిక్కవన్నప్ప అనే రైతుకు చెందిన ఆవుకు వైరస్ సోకిసోమవారం ఆవు మృతి చెందింది. ఎంపీపీ రేణుక కమరాజు, సర్పంచ్ బసవరాజు, స్థానిక వైకాపా నాయకులు బసవరాజు మృతి చెందిన పశువును పరిశీలించి సదరు రైతుతో లంపి వైరస్ పై వాకబు చేశారు. మండల వ్యాప్తంగా కొన్ని రోజుల నుంచి లంపి వైరస్ తో పాడిరైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పశు వైద్యాధికారులు ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదని, మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వ్యాధిని అరికట్టడానికి కృషి చేయాలని తెలిపారు.

నగర పంచాయతీని చెత్త రహితంగా మార్చేద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ: నగర పంచాయతీ కౌన్సిల్ నేటికీ సంవత్సరము పూర్తి అయ్యి సోమవారం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయంలో కౌన్సిల్ వారి ప్రథమ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యుల తో కలిసి పాల్గొన్న మ, నియోజక వర్గ శాసనసభ్యులు మాలగుండ్ల శంకర నారాయణ దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి కౌన్సిల్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి, సభ్యులం దరికీ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఇనుప చెత్త బాక్సుల ప్రారంభించారు. ఈ ఇనుప చెత్త బాక్సులు 30 అవసరమైన చోట ఏర్పాటు చేయాలని, తెలుపుతూ ఆయన మాట్లా డుతూ పెనుకొండ నగర పంచాయతీని చెత్త రహిత నగర పంచాయతీగా అందరూ కలిసికట్టుగా అభివృద్ధికి కృషి చేద్దామని రాష్ట్రంలోని ఆదర్శ నగర పంచాయతీగా తీర్చిదిద్దుతామని పర్యాటకులకు మంచి అవకాశం ఉన్న పెనుకొండను అభివృద్ధి చేయుటలో కలిసిక ట్టుగా పని చేద్దామని ఆయన తెలిపారు. మునిసిపల్ చైర్మన్, ఉమర్ పట్టణ కన్వీనర్, నరసింహులు వైస్ చైర్మన్ లు, వైశాలి జయశంకర్ రెడ్డి, సునీల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పంచాయతీ సిబ్బంది, సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మీద పంచాయతీలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ధర్మవరంలో జరిగిన అండర్ 17 జిల్లాస్థాయి బాల్ బ్యాట్మింటన్ పోటీలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల తలుపులకు చెందిన 10వ తరగతి విద్యార్థినులు కె రెడ్డి, వీణ, వై యశ్విత లు రాష్ట్రస్థాయికి ఎంపిక అయినందుకు హర్షం వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి సురేష్ బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి సుగంధమ్మ, ఉపాధ్యాయ బృందం విద్యార్థినులకు అభినందనలు తెలిపారు.

కిడ్నీ వ్యాధిగస్తునికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మంచానికే పరిమితమైన రమేష్ బాబును టిడిపి నాయకులు పరామర్శించి చెర్లో కమ్మవారి పల్లికి చెందిన ఊరి వాకిలి సురేష్ నాయుడు 7,000 రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఫోన్ లో ఆయన పరామర్శించి అన్ని విధాల ఆదుకుంటామని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్ శ్రీనివాసులు, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, బండ్లపల్లి రాజు, వెంకటరాముడు, అంబులెన్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-నల్లమాడ: విద్యార్థినిలు బాధ్యతగా ఉన్నప్పుడే తమ హక్కులను కాపాడు కోవచ్చునని కదిరి ఐసీడీఎస్ పడమర శాఖ సీడీపీఓ వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆర్. రామాపురం గురుకుల బాలికల పాఠశాలలో ప్రజా సేవా సమాజ్ కదిరి చైల్డ్ లైన్ , మహిళా భివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సంయుక్తంగా బాలల హక్కుల వారోత్సవాలు అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ , ప్రజా సేవా సమాజ్ చైల్డ్ లైన్ డివిజన్ కోఆరి నేటర్ శ్రీనివాసనాయుడులు మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు గూర్చి వివరించారు. ప్రిన్సిపల్ హేమావతి , ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి, మహిళా పోలీస్ సుకన్య, ప్రజా సేవా సమాజ్ చైల్డ్ లైన్ సిబ్బంది లక్ష్మీ ప్రసన్న, మౌనిక, ఆంజనేయులు, మధు పాల్గొన్నారు.

రాగి పంట దిగబడి అంచనా

విశాలాంధ్ర - అగళి : మండలపరిధిలోని హెచ్‌డి హళ్లి గ్రామ పంచాయతీలో సోమవారం రాగి, మొక్కజొన్న పంట దిగుబడి ని అధికారులు అంచనా వేశారు. పూజారి రంగనథప్ప పొలంలో 5 మీటర్లు పొడవు 5 మీటర్లు వెడల్పు విస్తీర్ణం లో మొక్కజొన్న పంట అంచనా వేయగా 350 గ్రాములు దిగుబడి వచ్చినట్లు అలాగే రుద్రముని పొలంలో మొక్కజొన్నలో 3.750 గ్రాములు వచ్చినది. రంగనాథప్ప పొలం లో రాగి పంటలో 5.750 గ్రాములు వచ్చిందన్నారు. అలాగే పుట్ట కామన్న పొలం లో రాగి పంటలో 6.950 గ్రాములు వచ్చినట్లు మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. మండల సహాయ గణాంకాల అధికారి ఎస్ బి ఐ బ్యాంక్ ఇన్సూరెన్స్ కంపెనీ అధికారి ఆర్ బికె ఇంచార్జ్ లు, వీఆర్వో , వాలంటీర్, గ్రామ సర్పంచ్ రైతు లు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమ పాలన

విశాలాంధ్ర-బుక్కపట్నం: వైసిపి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమ పాలన సాధ్యమవుతుందని పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పాముదుర్తి గ్రామం నందు పర్య టించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయం నందు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వ ఆయాయంలోనే ప్రజా సంక్షేమ పాలన కొనసాగుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తమ బ్యాంకు అకౌంట్ లోకి ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కు తుందని తెలిపారు. ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్ రెడ్డి, సర్పంచ్ గోవిందరెడ్డి , కన్వీనర్ సుధాకర్ రెడ్డి , నాయకులు వైస్ ఎంపీపీ నారాయణస్వామి , సుజాత, చిరంజీవి, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గెస్ట్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ కార్యాలయంలో నిర్వహించిన సోమవారం పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ విద్యా సంస్థలు అధినేత్రి నారాభువనేశ్వరి ఆధ్వర్యంలో 10 వ తరగతి చదువుతున్న ప్రతిభా వంతులైన బాలికలకు ఉపకార వేతనాల కోసం డిసెంబర్ 4 న పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి పది ర్యాంకులు పొందిన బాలికలకు నెలకు 5000 చొప్పున ఆ తర్వాత 15 ర్యాంకులు సాధించిన బాలికలకు నెలకు 3000 చొప్పున ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకు అందజేస్తారు. కావున ఈనెల 11వ తేదీ నుంచి 30వ తేదీ వరకు ఎన్టీఆర్ వెబ్సైట్లో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్టీఆర్ విద్యాసంస్థల ప్రతినిధి కృష్ణా రెడ్డి , మాధవ నాయుడు ,మాజీ జడ్పీటీసీ రాంపురం సర్పంచ్ శ్రీనివాసులు, ఆంజనేయులు,శ్రీరాములు, సుబ్రహ్మణ్యం, నారాయణ, త్రివేంద్ర నాయుడు, అరుణ్ రెడ్డి గోపాల్ ,బాబుల్ రెడ్డి వాసుదేవరెడ్డి,రామంజినేయులు,,మంజు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా నవగ్రహ ప్రతిష్టాపన

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని గొళ్ళాపురం గ్రామంలో సోమవారం ఈశ్వర దేవాలయంలో దాతల సహకారంతో అశేష భక్తజన సందోహం నడుమ, వేదమంత్రాలతో నూతనంగా నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన గావించారు. ఈ సందర్భంగా నవగ్రహ విగ్రహాల దాతలు హిందూపురం మండలం తూముకుంట చెక్పోస్ట్ ఎస్ ఏ. రాజు, సుశీలమ్మ గార్ల కుమారుడు మహేష్ కుమార్, చంద్రకళ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో, వేదమంత్రాలతో కలశ స్థాపన, గణపతి హెూమం, నవ గ్రహ హెూమం, మృత్యుంజయ హెూమం పూజల గావించి నూతనంగా నవగ్రహ విగ్రహాలను ప్రాణ ప్రతిష్టింప గావించారు. భక్తాదులకు తీర్థప్రసాదాలు అన్నదానం గావించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైసీపీ నాయకురాలు చౌళూరు మధుమతి, నాయకులు పాల్గొని పూజలు గావించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దేవరాజ్, తూముకుంట సర్పంచ్ చెక్కిరప్ప, తూముకుంట మాజీ సర్పంచ్ మూర్తి, ఎంపీటీసీ రామంజి, సింగల్ విండో ప్రెసిడెంట్ రంగనాథ్, వైస్సార్సీపీ నాయకుడు తిప్పేరుద్రయ్య, ఆలయ కమిటీ సభ్యులు చంద్రశేఖర్,రంగా దాంతోపాటు గోళాపురం అశ్వత్ నారాయణ ఆధ్వర్యంలో కోలాటం, అభిజ్ఞాన నృత్యాలము చతుర్వేది ఆధ్వర్యంలో చిన్నారుల నుండి భారత నాట్యం ప్రదర్శన నిర్వహించారు. స్థానిక గ్రామస్తులు తదితర భక్తాదులు పాల్గొన్నారు.

పక్షపాతంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-నల్లచెరువురూరల్: మండల పరిధిలోని చెరువువాండ్లపల్లి గ్రామంలో పక్షపాతంతో బాధపడుతూ మంచానికి పరిమితమైన టిడిపి నాయకులు బాల వేమన్న ను సోమవారం మండల టిడిపి యూత్ నాయకులు సతీష్ నాయుడు పరామర్శించారు. కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ కందికుంట ఆదేశాల మేరకు బాల వేమన్నకు 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేవేంద్ర, నాగిరెడ్డి, అర్జున్ రెడ్డి, తెలుగు యువ నాయకుడు గుత్తా ప్రసాద్ పాల్గొన్నారు.

జీవో 53 రద్దు చేయాలి

విశాలాంధ్ర-రోళ్ల: ఎపిఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు దండువీరయ్య ఆదేశాల మేరకు సోమవారం జీవో నెంబర్ 53 నం రద్దు చేయాలని కోరుతూ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసవంత్ కుమార్ ను కలిసి ఎమ్మార్పీఎస్ నాయ కులు వినతిపత్రం అందించారు. మాదాసే మాదాసే కురవలకు రిజర్వేషన్ అన్వయించేలా ఇచ్చిన ఉత్తర్వులు 53 జి ఓ నెంబర్ ను వెంటనే ఉపసం హరించుకోవాలని, 2020 జె సి శర్మకమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా అంటరానితనం లేని వారిని షెడ్యూల్ కులాల జాబితాలనుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్ కులాల కు రిజర్వేషన్ లను దళి తులారా కాపాడుకొందాం రండి అని పిలుపు నిచ్చారు. రాష్ట్ర కార్యదర్శి లోచర్ల నరసింహులు రాయలసీమ జిల్లాల పెడబల్లి వెంకటేష్, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి అలుపనపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయ కులు చెన్నకేశవులు, పుట్టపర్తి, రొద్దం, రామకృష్ణ సీనియర్ నాయకులు అంజి, మడకశిర కాంతరాజు, నాయ కులు నరసింహమూర్తి, నాగరాజు, కదిరప్ప, మహేష్, బాబు పాల్గొన్నారు.

బ్యాక్ లాక్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్రంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాక్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని యువతకు ఉపాధి కల్పించాలని తెలుగు యువత నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు ఆదేశాల మేరకు యువతకు ఉపాధి కల్పించాలని నిరసన తెలుపుతున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వాలని, బ్యాక్ లాక్ పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని జిల్లాల వారీగా పారిశ్రామిక క్యారీడర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ బసంత్ కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షుడు బాబ్ జాన్, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు అంబులెన్స్ రమేష్, నరేష్ యాదవ్, విజయ్ చౌదరి, గంగులయ్య, మంజునాథ్, ఆంజనేయులు, మాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడప గడపకు ప్రభుత్వం'

విశాలాంధ్ర-రొద్దం: మండలం పరిధిలో సోమవారం నల్లూరు గ్రామ పంచాయితీ, నల్లూరు గ్రామం లో సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వము ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వము కార్యక్రమంలో పర్యటించిన ఎమ్మెల్యే శంకర నారాయణ ప్రతి కుటుంబానికి నవరత్న పథకాలు వివరిస్తూ లబ్ది పొందని వారికి ఎందుకు రాలేదు అని వివరిస్తూ, అక్కడే అధికారుల సమక్షంలో పరిష్కారం చూపుతూ ముందుకు సాగారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురు కి పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలను తనిఖీ నిర్వహించి విద్యాబోధన ఏ విధంగా జరుగు తున్నది జగనన్న గోరుముద్ద పై ఆరా తీశారు. మండల కన్వీనర్, తిమ్మయ్య ఎంపీపీ, చంద్రశేఖర్ ఎంపీటీసీలు , సర్పంచులు, వైసీపీ ముఖ్యనాయకులు నారాయ ణరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, అనుబంధ సంఘ నాయకులు, డీలర్లు, ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-రొద్దం: సత్యసాయి జిల్లా మండల పరిధి నల్లూరు పంచాయతీలో సోమవారం పెనుకొండగొ శాసనసభ్యులు మాల గుండ్లశంకర్ నారాయణ గడపగడపకు కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో అనారోగ్యం బాధితులను పరామర్శించి వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేస్తూ గడపగడపకు నవరత్నాల ఒదుతు న్నాయా ఎందుకు రావడం లేదు తెలుసుకుని, అప్పటికప్పుడు ఓ సమస్యలు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. మండలంలో కంబాలపల్లి లో జరిగిన కనకదాసు జయంతి ఉత్సవాలు పాల్గొని చిత్రపటానికి మాలలు సమర్పించి అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలియ చేశారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పరిగి: మమకారాల పెన్నిధి మాతృమూర్తి వ్యాసరచన పోటీల నందు ఆంధ్రప్రదేశ్ గురుకుల ప్రతిభ పాఠశాల కొడిగెనహళ్లి విద్యార్థులు ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్వీ మురళీధర్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి సేవా సమితి, హిందూపురం వారు ఆదివారం సాయంత్రం నిర్వహించిన 'మమకారాల పెన్నిధి మాతృమూర్తి'వ్యాసరచన పోటీల నందు తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి గెలుపొందినట్లు తెలిపారు. మొదటి బహుమతి,ఎం లక్ష్మీ వసంత్, రెండవ బహుమతి, ఎం అన్వేష్, మూడవ బహుమతి పొందిన కే లక్ష్మీనరసింహారెడ్డిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వి మురళీధర్ బాబు, పాఠశాల సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-తలుపుల: మేజర్ పంచాయతీ పరిధిలో కుమ్మరపేట నివాసి శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం స్థానికులు మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ డీకే బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పివి. సిద్ధారెడ్డి సమక్షంలో 10 వేలు ఆర్థిక సాయం అందజేసి ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు. ఏ సమస్య వచ్చినా మీ కుటుంబానికి అండగా నేనుంటాను అంటూ భరోసా ఇచ్చాడు కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పథకాలను అమలులో ఉద్యోగులదే కీలకపాత్ర

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సచివాలయ ఉద్యోగులదే కీలకపాత్ర అవుతుందని జాయింట్ కలెక్టర్ చేతన్ గార్గ్ తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని పోతుల నాగేపల్లి గ్రామ సచివాలయమును సోమవారం జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం వారితో సమావేశాన్ని ఏర్పరిచి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయి వాటి ప్రగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి వచ్చే ప్రతి వ్యక్తి యొక్క సమస్యను పరిష్కరించే విధంగా అధికారుల సహాయ సహకారాలతో పరిష్కరించినప్పుడే మంచి గుర్తింపు సచివాలయమునకు వస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తిప్పే నాయక్ ,తహసిల్దార్ నీలకంఠారెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో మమతా దేవి, ఆర్ఐ రమాదేవి, వీఆర్వో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోక్సో కేసు నమోదు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల పరిధిలోని పాల్తూరు పోలీస్ స్టేషన్లో ఓ బాలికపై పై లైంగిక దాడికి పాల్పడ్డ ఆరోపణపై పాల్తూరు పోలీస్ స్టేషన్ లో ఫోక్సో చట్టం కింద ఓ యువ కుడు పై కేసు నమోదు చేశారు. అభం శుభం తెలియని మైనర్ బాలికను తరచూ లైంగిక దాడికి పాల్పడిన సంఘటన ఆలస్యంగా విషయం వెలుగులోకి వచ్చింది. తల్లిదండ్రులు పిర్యాదు మేరకు పాల్తూరు. నింది తునిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. బాలికను వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

విద్యార్థులకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: మండల పరిధిలోని దర్శనమల కెనరా బ్యాంక్ 117 వ వార్షికోత్సవం సందర్భంగా బ్యాంకు ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేటలో గల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో 5, 6, 7, 8, 9, 10 తరగతిలో చదువులో మంచి ప్రతిభ కలిగిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కెనరా విద్యా జ్యోతి పథకం ద్వారా మెరిట్ స్కాలర్షిప్ చెక్కులను మేనేజర్ దినేష్, పాఠశాల హెచ్ఎం మేరీ వర కుమారి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్కాలర్షిప్ పొందిన విద్యార్థినీలు, హెచ్ఎం తో పాటు ఉపాధ్యాయులు శారద, కరుణ ,పూజారి రమేష్, ఆదినారాయణ, రాము కెనరా బ్యాంక్ వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ హారిక, బ్యాంకు సిబ్బంది హరినాథ్ రెడ్డి, మారుతి, గోపి తదితరులు పాల్గొన్నారు.

దాతల దాతృత్వం మరువలేనిది

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఫ్రీజర్ లు మరియు వైకుంఠ రథం ఎవరైనా మరణిస్తే అవసరం వచ్చిన వారికి ఉపయోగించు కొనేందుకు దాతలు ముందుకు వచ్చి ఆర్థికంగా సహాయం అందించడం మరువలేనిదని గ్రామపంచాయతీ సర్పంచ్ సరోజ నాగే నాయక్ మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్ తో పాటు వక్తలు కొనియాడారు, ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ మరియు కార్యదర్శి మండల ప్రజల కోసం ఫ్రీజర్ మరియు వైకుంఠ రథం ఏర్పాటు చేయాలని పట్టుదలతో దాతల సహాయం కోరిన తక్షణం మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు తరపున వారి తండ్రి జ్ఞాపకార్థంగా ఒక ఫ్రీజర్, గోరంట్ల పట్టణానికి చెందిన వ్యాపారవేత్త ఎంవి నాగరాజ్ కుటుంబ సభ్యులు ఒక ఫ్రీజర్ ల కొనుగోలుకు మొత్తాలను అందించడం అభినందనీయమన్నారు, గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఫ్రీజర్ను కొనుగోలు చేసి సిద్ధంగా ఉంచారు, అదేవిధంగా వైకుంఠ రథం కొనుగోలుకు మరియు హిందూ స్మశాన వాటిక అవసరమైన భూమి కొనుగోలుకు దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు, దీంతో జిల్లా సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, వార్డు సభ్యులు రంగారెడ్డి, జొన్న ఆంజనేయులు, జడ్పిటిసి పాలే జయరాం నాయక్, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు డాక్టర్ భాషా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నూర్ మొహమ్మద్, మాజీ జెడ్పిటిసి ఆర్ వెంకటరెడ్డి, సమరసింహారెడ్డి, తదితరులు విరాళాలు ప్రకటించారు, అనంతరం దాతలకు మరియు తహసిల్దార్ రంగనాయకులు, డిఎల్పిఓ బాలాజీ, కార్యదర్శి సతీష్ కుమార్, తోపాటు పాలకవర్గ సభ్యులకు సర్పంచ్ దంపతులకు ఘనంగా సత్కరించారు, అనంతరం మాట్లాడుతూ జిల్లాలోని ఆదర్శవంతంగా గోరంట్ల గ్రామపంచాయతీ అభివృద్ధిలో దూసుకుపోతుందని, గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామపంచాయతీ బస్టాండ్ సర్కిల్ నందు షాపింగ్ కాంప్లెక్స్ భవన నిర్మాణం, తదితర కార్యక్రమాలు చేపట్టడం మరువలేనిదన్నారు, ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు ఆంజనేయులు, ఆది,చిన్న గంగప్ప, వాసుదేవ నాయక్, డైరెక్టర్ రాజా, సుభాన్ సాబ్, రమేష్ కుమార్, అతావుల్లా, జొన్న ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు, దాతలు, గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు,

జాతీయ స్థాయి శిబిరానికి విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములోని స్థానిక కే. హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం.ఎస్ చరణ్ సాయి అనే విద్యార్థి యాన్యువల్ హాగ్ షిప్ ప్రోగ్రాం ఆఫ్ రెడ్ రోప్ అనే సదస్సుకు శ్రీ సత్యసాయి జిల్లా నుండి ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్, అధ్యాపకులు రాబియా బేగం,చిట్టెమ్మ ,సమీవుల్లా, గోపాల్ నాయక్, కిరణ్ కుమార్, శివప్రసాద్, పావని, కేవై స్వామి, పుష్పావతి, గౌతమి, అధ్యాపేకేతర బృందం తోపాటు విద్యార్థులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

నాట్య కళానికేతన్ నాట్యం అభినందనీయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీ లలిత నాట్య కళానికేతన్ గురువులు బాబు బాలాజీ కమలా బాలాజీ ల ఆధ్వర్యంలో నాట్య ప్రదర్శనను తమ శిష్య బృందంతో ప్రదర్శించారు. శివపార్వతులను సుతిస్తూ చేసిన నాట్య ప్రదర్శన అందరిని అలరించింది. అనంతరం బాబు బాలాజీ మాట్లాడుతూ మా యొక్క నాట్య ప్రదర్శనలు స్థానికంగానే కాకుండా, ఇతర జిల్లాలకు, రాష్ట్రస్థాయిలలో కూడా మా నాట్య ప్రదర్శనను ప్రదర్శించడం జరుగుతుందన్నారు.

రైల్వే ప్రయాణికులకు భోజన పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఈనెల 23వ తేదీ పుట్టపర్తి భగవాన్ సత్యసాయిబాబా 97వ జన్మదినోత్సవ వేడుకల్లో సందర్భంగా సోమవారం ధర్మవరం రైల్వే స్టేషన్లో పుట్టపర్తికి రైల్లో వెళుతున్న ప్రయాణికులకు పట్టణ శ్రీ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో దాదాపు 350 మందికి భోజనం ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మూడు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని సేవాసమితి కన్వీనర్ తెలిపారు. ఈ అన్నదానం పట్ల శ్రీ సత్య సాయి సేవ సమితి వారు చేస్తున్న సేవా కార్యక్రమాన్ని స్టేషన్ మాస్టర్ తో పాటు జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్... సి ఐ లు అభినందించారు.

రాష్ట్రస్థాయికి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర - అగళి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పద్మశ్రీ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ కు ఎంపికైనట్లు హెచ్ఎం గురు సిద్ధమూర్తి, పిడి సంజీవ రాయుడు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ పురంలో జిల్లా స్థాయిలో జరిగిన బాల్ బాడ్మింటన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురు సిద్ధమూర్తి, పిడి సంజీవ రాయుడు మాట్లాడుతూ పాఠశాల లో పలువురు విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా ప్రతిభ కనబరుస్తున్నారన్నారు. మారుమూల గ్రామం నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పద్మశ్రీ ని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బహుమానంతో సత్కరించారు. డిసెంబర్ నెలలో అన్నమయ్య జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పాఠశాల పిడి సంజీవ రాయుడు ఉపాధ్యాయులు బసవరాజు, అలివేలమ్మ, చంద్రకళ, జిలాన్, షబ్బీర్, పవన్, ఓబులేష్, రాజశేఖర్ ఆకాంక్షించారు.

లేపాక్షి: హిందూపురం పట్టణంలోని ఎంజిఎం ఉన్నత పాఠశాలలో ఈనెల 18వ తేదిన జరిగిన జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో శిరివరం, చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. 10వ తరగతి చదువుతున్న సంతోష్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు రవిశంకర్, పిడి సంపత్ కుమార్ పేర్కొన్నారు. అదేవిధంగా చోళసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న దీపిక, మేఘన కూడా జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు సుధామణి, పీఈటి శివకుమార్లు పేర్కొన్నారు. పోటీలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.

పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: రాష్ట్రంలో పేద ప్రజల ఆకలి తీర్చడమే తెలుగుదేశం పార్టీ యొక్క ముఖ్య లక్ష్యమని నాయకులు పురుషోత్తం గౌడ్, పరిసే సుధాకర్, భీమనేని ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక బస్టాండ్ ఎదుట గల శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద సోమవారం పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు భోజన దాత 26వ వార్డు టిడిపి నాయకుడు లోమడ గోపాల్ సహకారంతో పేదలకు ఉచిత అన్నదానమును పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి కొంటుపడిందని, పేదవాడి ఆకలిని తీర్చుటలో పూర్తిగా విఫలమైందని దుయ్యబట్టారు. నిత్యావసర ధరలు పెరిగాయని ధరలను అదుపు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫల మైందన్నారు. ఎక్కడ చూసినా రోడ్లు గుంతలు బడి పెద్ద ఎత్తున ప్రమాదాలు జరుగు తున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపికి ప్రజలు మద్దతు పలుకుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మారుతీ స్వామి, చీమల రామాంజి, చికిచెర్ల రాఘవరెడ్డి, పదవ వార్డు ఇంచార్జ్ భాష, రామకృష్ణ ,అంకన్న, మిడతల యుగంధర్ పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో 95 శాతం అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే

విశాలాంధ్ర-తలుపుల: ఎన్నికలలో ప్రకటించిన మేనిఫెస్టో 95 శాతం హామీలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి అన్నారు. ఈరోజు తలుపుల మండల పరిధిలోని ఓబుళరెడ్డి పల్లి గ్రామ సచివాలయం నందు గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్, తలుపుల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ డీకే బాబు, సర్పంచులు మాజీ సర్పంచులు దివాన్ వలి, పురుషోత్తం రెడ్డి, శ్రీరామ్ రెడ్డి,గుణశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు టోపీ రమణ, ఫయాజ్ అహ్మద్, పురుషోత్తం రెడ్డి కులశేఖర్ రెడ్డి, ఆవుల వివేకానంద రెడ్డి ,సుధాకర్ రెడ్డి , ప్రభువర్ధన్, మౌల, అంజి, శ్రీధర్, ఎల్ఐసి వలీ, ఎంపీడీవో రమానాయక్,ఈవోపిఆర్డీ శకుంతల, ఉపాధి ఏవో మోహన్ సచివాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.